

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 21 జూన్ 2025 | 8 పేజీలు

జిల్లా, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సిపిఐ సంతకాల సేకరణ

- జిల్లాలో మూతపడ్డ పరిశ్రమలు పునరుద్ధించాలి
- ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి ప్రభుత్వమే నడిపించాలి
- ప్రత్యేక నిధులుగా 10 వేల కోట్లు విడుదల చేయాలి

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమయ్య జిల్లా విడిపోయి మూడు సంవత్సరాల అయిపోయినప్పటికీ ఇంతవరకు జిల్లాలో చిన తరహా పరిశ్రమ ఏదీ లేదని అలాగే రాజంపేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ గా 10 వేల కోట్లు కేటాయించి ఈ జిల్లా అభివృద్ధి చేయాలని శుక్రవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ లో భాగంగా పాత బస్టాండ్ సర్కిల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

2 లో

అధికార పార్టీ, అధికారులు ఒకవైపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగవలసి ఉంది కానీ కడప కౌన్సిల్ సమావేశం హాల్లో ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమిషనర్ మనోజ్ రెడ్డి, మున్సిపల్ అధికారులు కూర్చోగా, కోర్టు ఆదేశాల మేరకు కాన్ఫరెన్స్ హాల్లోనే సమావేశం నిర్వహించాలని మేయర్ సురేష్‌బాబు కార్పోరేటర్లతో తన చాంబర్లో కూర్చోవడంతో కార్పొరేషన్ లో జరగవలసిన సర్వసభ్య సమావేశం పీఠముడి నెలకొంది. 11గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశం 12.40 గంటలకు కూడా ప్రారంభం కాలేదు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కాన్ఫరెన్స్ హాల్లోనే సమావేశం నిర్వహించాలని కార్పోరేటర్లతో కూడిన లేఖను కమిషనర్‌కు పంపారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ సెక్రటరీ రాజశేఖర్, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం మేయర్ దగ్గరకు వెళ్లి కౌన్సిల్ సమావేశం హాల్లో జరిగే సమావేశానికి రావాలని కోరారు. కాన్ఫరెన్స్ హాల్లో సమావేశాన్ని నిర్వహించకుండా కౌన్సిల్ హాల్లో ఎలా నిర్వహిస్తారని మేయర్ అధికారులను ప్రశ్నించారు. కమిషనర్ తనతో సంప్రదించకుండా కౌన్సిల్ సమావేశపు హాల్లో నిర్వహించేందుకు ఎలా నిర్ణయిస్తారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ కమిషనర్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తాను కార్పోరేషన్ ప్రిమిషన్ సమావేశం జరపాలని చెప్పినప్పుడు నాతో కమిషనర్ చర్చించకుండా రాత్రికి రాత్రి కౌన్సిల్ సమావేశం హాల్లో సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకొని నియంతగా వ్యవహరించారని మండిపడ్డారు. అక్కడికి మేము వెళ్ళకుండా బయట కూర్చుని అజెండా చదివి కొన్ని తీర్మానాలు చేశామని తెలిపారు. మున్సిపల్- కౌన్సిల్ సమావేశపు హాలు బీగాలు ఇవ్వాలని కోరుతున్నా స్పందించ లేదన్నారు. హడావిడిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారన్నారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సజావుగా సాగేలా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్న వైసీపీ కార్పోరేటర్ల విన్నపం దృష్ట్యా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమిషనర్ మరి కొంతమంది సిబ్బంది సమావేశ మందిరంలో సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూసి సమావేశం జరగకపోవడంతో వెనుతిరిగారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మాధవి రెడ్డిని వివరణ కోరగా సమావేశం ఉంది రమ్మని ఆహ్వానం పంపారని వచ్చానని తెలిపారు. మిగిలిన విషయాలు అధికారులు మాట్లాడతారంటూ దాటవేసి వెళ్లిపోయారు. అనంతరం కమిషనర్ మనోజ్ రెడ్డిని వివరణ కోరెందుకు మీడియా ఆయన చాంబర్ వద్దకు వెళ్ళగ నాకు అర్జెంట్ పని ఉందంటూ వెళ్ళిపోయారు.

- మేయర్, 39 మంది కార్పొరేటర్లు ఒకవైపు
- కోర్టు ఆదేశాలు పాటించని కమిషనర్
- కాన్ఫరెన్స్ హాల్ ఎదుట కార్పోరేటర్లతో మేయర్ సమావేశం
- కౌన్సిల్ సమావేశం హాల్లో ఆసీనులైన ఎమ్మెల్యే, కమిషనర్, అధికారులు

అనారోగ్యంతో చికిత్స పొందుతూ పోలీసు జాగిలం 'జాకీ'మృతి

- అధికార లాంఛనాలతో పోలీసు జాగిలం 'జాకీ' అంత్యక్రియలు

విశాలాంధ్ర-రాయచోటి: పోలీసు జాగిలం జాకీ 9 సంవత్సరాల పాటు ఎర్రచందనం డాగ్"గా విశేష సేవలంధించింది. అనారోగ్యానికి గురికావడం వల్ల ఆసుపత్రికి తరలించగా, అధిక జ్వరం, మరియా కామెర్లు ఉన్నట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. చికిత్స పొందుతూ నిన్నటి దినం జాకీ తుదిశ్వాస విడిచింది. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు జాకీ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆదేశాల మేరకు మరణించిన జాకీ భౌతికకాయానికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం.పెద్దయ్య, కలకడ ఇంచార్జి సీఐ..ప్రసాద్ బాబు ఆర్ ఎస్ఐ.హాజరతయ్య, కలకడ పోలీసులు, ఏఆర్ పోలీసు సిబ్బంది, పలువురు స్థానిక ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో కలకడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. పోలీస్ జాగిలం జాకీ బెల్జియం మెలనాయిస్ జాతికి చెందినది. ఇది 13.1.2016వ తేదీన జన్మించింది. హైదరాబాదులోని మొయినాబాద్ లో ఐ.ఐ.టి.ఎ, ఐ.ఎస్.డబ్ల్యూ. శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.పి.సి-2317, జి. జైపాల్ కు, 20.6.2016 వ తేదిన జాకీ ని ఎర్రచందనం పసిగట్టేందుకు, శిక్షణ కొరకు అప్పగించడం జరిగింది. పోలీసు జాగిలాల శిక్షణలో బంగారు పతకం అందుకుంది. ఈ జాగిలం ఎర్ర చందనం గుర్తించడంలో నేర్పరి. అనుమానం వచ్చిన చెక్ పోస్ట్ లలో తనిఖీలు నిర్వహించేది. అదే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించే గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని తన విన్యాసాలతో చూపరులను ఆకట్టుకునేది. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉన్నతాధికారుల మన్ననలు పొందింది. 9 సంవత్సరాల పాటు జాకీ తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించింది. జాకీ చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ జిల్లా పోలీసులు నివాళులర్పించారు.

2 లో

జిల్లా అంతటా ఉత్సవ వాతావరణంలో యోగా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న ఉత్సవ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించామన్నారు. జిల్లాలో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను వివిధ థీమ్ లతో నిర్వహించి ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగో ప్రధాన

2 లో

- 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- ప్రతి ఒక్కరూ యోగాంధ్ర లో భాగస్వాములై విజయవంతం చేయండి..!
- జిల్లా లో 5796 మంది శిక్షకుల ద్వారా 5.65 లక్షల మందికి శిక్షణ
- ఇప్పటి వరకు జిల్లా లో దాదాపు 9.96 లక్షల పైగా యోగాంధ్ర - మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ల నమోదు...
- జిల్లా వ్యాప్తంగా 5796 వెన్యూలు ఏర్పాట్లు

జిల్లా, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సిపిఐ సంతకాల సేకరణ

మొదటి పేజీ తరువాయి

ఈ సంతకాల సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు అభివృద్ధి అనే మాటకు చాలా దూరంలో జిల్లా ఉన్నదని జిల్లాతో పాటు రాజంపేట నియోజకవర్గం అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక ఉపాధి లేక రాజంపేట నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలు మూతపడిన అధికార ప్రతిపక్ష పార్టీలు కళ్ళుండి చూడనట్లు వ్యవహరించాలని కాబట్టే నందలూరు రైల్వే పరిశ్రమ, ఆల్విన్ పరిశ్రమలు మూతపడిన వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు చిత్తశుద్ధి లేకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పోగొట్టుకున్నారని, ఇప్పటికైనా వాటి స్థానం లో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కుటుంబాలను వదిలి గల్ఫ్ దేశాలకు వెళ్లి నానా అవస్థలు పడుతున్న యువతకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందని అన్నారు. అలాగే ఈ ప్రాంతం లో గత మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన గాలేరు నగరి ప్రాజెక్టు ఇప్పటికీ రెండు తట్టలు మట్టి మాత్రమే తీసి ఆ ప్రాజెక్టును గాలికి వదిలేసారని కావున వెంటనే ఆ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని రైతాంగం నిత్యం పంటలు పండించుకోవడా నికి అవకాశాలు కల్పించాలని వారు అన్నారు, కేవలం 4 కోట్లు డబ్బుల కేటాయించకుండా అలాగే ఇసుకాసురుల ధన దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు వరద పాలైపోయిన మూడు సంవత్సరాలైనా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని, సత్వరమే ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కడప చెన్నై నేషనల్ హైవే పనులు వేగవంతం చేసి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ జిల్లా లో ఉన్నటు వంటి దేవస్థానాలను పర్యాటక రంగాలను అభివృద్ధి చేసి టూరిస్ట్ హబ్ గా చేయాలని రాజంపేట పట్టణంలో ట్రాఫిక్ పెరిగినందున ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీటితో పాటు ఈ జిల్లాలో లభ్యమయ్యే సహజ వనరుల ద్వారా హార్టికల్చర్ పంటల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఈ జిల్లాలో మూతపడి నటువంటి పరిశ్రమల ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని హంద్రీనీవా సుజల స్రవంతి పనులు వేగవంతం చేసి రైతాంగానికి నీరు అందించాలని దానితోపాటు వెలిగల్లు జూరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువలు సత్వరమే పూర్తిచేయాలని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన టువంటి మంగంపేట బైరటీస్ దొంగల నుండి కాపాడాలని ఈ జిల్లాలోని లభించే ఎర్రచందనం ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఓబులవారిపల్లి కృష్ణపట్నం రైలు మార్గంలో ప్రజా రవాణా కొరకు రైలును నడపాలని కడప బెంగళూరు రైల్వే లైను పాత అలైన్మెంట్ ప్రకారం రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ జిల్లాలోని అధికార పార్టీ నాయకులూ కూడా ఆలోచన చేసి ఈ జిల్లా అభివృద్ధి కొరకు పాటుపడాలని వారు కోరారు. ఈ సంతకాల కార్యక్రమం లో కాకతీయ విద్యా సంస్థల అధినేత పోలా రమణారెడ్డి , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణ దేవరా పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ మహాదేవయ్య, హెల్పింగ్ హాండ్స్ నాయకులు రమణ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్బనర్సారెడ్డి టైల్స్ వర్కర్ సీనియర్ నాయకులు జమాల్ భాష, నాయకులు రమణ ,సాయి, పెంచలయ్య, బాబా జాన్, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొని ప్రజానీకం వద్ద జిల్లా సమగ్ర అభివృద్ధికై పదివేల కోట్లు కేటాయింపు కొరకు సంతకాల సేకరణ నిర్వహించారు.

జిల్లా అంతటా ఉత్సవ వాతావరణంలో యోగా

మొదటి పేజీ తరువాయి

పర్యాటక కేంద్రా లైన ఒంటిమిట్ట,సిద్దవటం, శిల్పారామం, గండి కోటలలో భారీ ఎత్తున 5వేలమందితో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు.అలాగే పాత్రికేయులకు డాక్టర్స్, పోలీస్, వివిధ వర్గాలకు ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద న్నారు. జిల్లా వ్యాప్తంగా 5,796 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5.65 లక్షల వేల మందికి యోగ పై శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు 9.95వరకు యోగాంధ్ర మొబైల్ యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిం దన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖ పట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఆయుష్ యోగ ప్రోటోకాల్ ప్రకారం ఉదయం ఏడు గంటల నుండి 8 గంటలలోపు నిర్వహించే యోగ కార్యక్రమాలకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం కడప నగరానికి సంబంధించి.. ప్రధాన వేదికగా వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో 7వేల మందితో భారీగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా నగరంలోని మున్సిపల్ మైదానం, రాజీవ్ పార్కు, ఏడు రోడ్ల కూడలి మరికొన్ని ప్రధాన రహదారుల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామూహికంగా కుటుంబాలు, పిల్లలు, యువత యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే విధంగా ప్రజలందరూ సహకరించాలని వారి వారి దగ్గరలో ఉన్న యోగా కేంద్రాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు నిర్వహించామని తెలిపారు ఇందులో 6 మంది రాష్ట్రస్థాయిలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి చేతులమీదుగా జిల్లా తరపున అల్లా అవార్డులు అందుకుంటున్నారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు,డిపిఆర్ఓ పద్మజ, ఆయుష్ యోగ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని తహశీల్దార్ ఈశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ, "రెవెన్యూలో తహసిల్దార్ వ్యవస్థ ఇప్పటి నుంచేమీ కాదు. నవాబు తానీషా పరిపాలనా కాలంలోనే కంచర్ల గోపన్న తహసీల్దార్‌గా పనిచేశారని, ఆయన భద్రాచలం శ్రీరామాలయ నిర్మాణానికి పన్నుల రూపంలో వచ్చిన డబ్బులు వినియోగించారని" చెప్పారు. ఆ కారణంగా గోపన్నను తానీషా జైలుకు పంపించగా, స్వయంగా శ్రీరాముడు ప్రత్యక్షమై తానీషాకు బంగారం ఇచ్చి గోపన్నను విడుదల చేయించినదిగా ప్రజల నమ్మకం ఉందని, గోపన్ననే రామదాసుగా పిలుస్తారని పేర్కొన్నారు. ఇది తహసిల్దార్ వ్యవస్థ ఎంత పురాతనమో తెలియజేస్తుందని అన్నారు. అలాగే కడప జిల్లా ఏర్పాటుకు సంబంధించిన చరిత్రను ప్రస్తావిస్తూ, కడప 1800 సంవత్సరంలో బళ్లారి జిల్లా నుండి విడిదీసి జిల్లా కిందగా ఏర్పాటు చేయబడిందని, అప్పట్లో మొదటి కలెక్టర్గా థామస్ మన్రో నియమితుడయ్యారని తెలిపారు. కడప జిల్లా రెవెన్యూ శాఖలో పనిచేసినవారు ప్రజాసేవలో విశేష కృషి చేసినట్లు గుర్తుచేశారు. ప్రొద్దుటూరుకు చెందిన వావిళ్ల గోపాలయ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ ఒంటిమిట్ట కోదండరామాలయ అభివృద్ధికి ఎంతో సేవ చేసినట్లు వివరించారు. రెవెన్యూ వ్యవస్థలో భూమి సర్వే విధానం గురించి మాట్లాడుతూ, గతంలో అధికారులు ఒకసారి సర్వే చేస్తే దాన్ని ఎవరూ ప్రశ్నించేవారు కాదన్నారు. ప్రస్తుతం సర్వే ప్రక్రియలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సినీ రంగంలోకి రాకముందు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో తన స్వంత భూమికి సంబంధించి కరణంతో ఎదురైన చేదు అనుభవాలే తర్వాత ఆయన 1980లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కరణం, రెడ్డి వ్యవస్థలను రద్దు చేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టడానికి ప్రేరణగా మారినట్టు తెలిపారు. 2002లో రెవెన్యూ శాఖను పంచాయతీరాజ్ శాఖలో విలీనం చేయడంతో అనేక రికార్డులు గందరగోళానికి గురయ్యాయని అప్పట్లో తాను ఆర్‌ఐగా పనిచేసేవాడినని అప్పట్లో ఒక అధికారి ఒక రైతుకు సంబంధించిన రికార్డును తనముందే తెలియక బద్దకం తో చించి ఇవ్వడానికి యత్నించడంతో తాను అతనితో వాగ్వాదానికి దిగాల్సి వచ్చిందని స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు. మండల సర్వేయర్ పార్వతి మాట్లాడుతూ, "నవాబు కాలంలో తోడర్ మల్లు అనే మంత్రి భూముల సర్వే వ్యవస్థను ప్రారంభించారని, అప్పట్లో తాడుతో, తర్వాత గొలుసుతో భూమిని కొలిచేవారని, ప్రస్తుతం టేపులు, రోవర్ వంటి ఆధునిక పరికరాలతో సర్వే చేపడుతున్నామని" వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో అనేక సమస్యలు ఎదురైనా, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను అధిగమిస్తూ సర్వే కొనసాగుతున్నదన్నారు. విలేజ్ సర్వేయర్లు సర్వేలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఉప తహసిల్దార్ నరేంద్ర మాట్లాడుతూ, "రెవెన్యూ శాఖ ద్వారా 64 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామని, ప్రజలతో నిత్యం సంబంధం ఉండే ఈ శాఖలో ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి రైతు సమస్యను శాంతంగా విని, పరిష్కరించి సంతృప్తిగా పంపించాలని" కోరారు. తహసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ, "రెవెన్యూ శాఖ ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. అందుకే ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా, వినయంగా వ్యవహరించాలి. రైతుల సమస్యలు శ్రద్ధగా విని, న్యాయం చేయాలి" అని తన సిబ్బందికి సూచనలు చేశారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా 30 సంవత్సరాలపాటు వీఆర్వోగా పనిచేసి పదవీ విరమణ పొందిన మహేశ్వర్ రెడ్డిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా వారోత్సవాలలో భాగంగా ర్యాలీ

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరులో యోగా వారోత్సవాలలో భాగంగా జడ్పీ హైస్కూల్ నుండి స్కౌట్ విద్యార్థులు ర్యాలీగా పాఠశాల నుండి బయలుదేరి యోగా గురించి స్లోగన్స్ చెపుతూ మైదుకూరు శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్.ఇలియాస్ అహమ్మద్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక ,మానసిక ఆరోగ్యం కలుగుతుంది అన్నారు. ఎస్ టి యు జిల్లా అర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ యోగా అవశ్యకతను ,యోగావల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్ సిసి అధికారి సురేంద్ర నాయక్,పీడీ రామ్ నాయక్,ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాసులు,కె.ఆనంద రావు,టి. ఓబులరెడ్డి ,రాముడు తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డిని కలసిన నూతన తహశీల్దార్లు

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహశీల్దార్లు అమర్‌నాథ్, యామిని రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.మల్లిఖార్జునరెడ్డి శుక్రవారం కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డిని, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి ని, తనయులు ముక్కా సాయివికాస్ రెడ్డిని తమ నివాసంలోని ఛాంబర్లో కలసి పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజుపురం గ్రామపంచాయతీ వీఆర్ఓ సుజని, ఓబులవారిపల్లి మండలం రెవెన్యూ సర్వేయర్ నాగలక్ష్మి, ముక్కావారిపల్లె గ్రామ పంచాయితీ వీఆర్ఓ హరిప్రసాద్ తదితరులు రూపానందరెడ్డిని, సతీమణి వరలక్ష్మిని, తనయులు ముక్కా సాయివికాస్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం చేసే మీ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. ప్రజలందరికీ మంచి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల విశ్వనాథ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, వేమన సుబ్రమణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని సన్మానించిన మట్లి వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-వీరబల్లి: వీరబల్లి మండలం మట్లి గ్రామానికి చెందిన మోదం నాగభూషణంకి వైఎస్ఆర్సిపి ఏపీ స్టేట్ చేనేత విభాగపు జనరల్ సెక్రెటరీ నియమించిన సందర్భంగా రాజంపేట శాసనసభ్యులు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ని మట్లి వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు.నాయకులతో కలిసి పూలబొకే ఇచ్చి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు వారితో మట్లి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎస్ రామాంజులు రెడ్డి, వైఎస్ఆర్సీపీ వీరబల్లి మండలం ఉపాధ్యక్షులు కే నరేంద్ర నాయుడు, వీరబల్లి మండలం చేనేత మండలాధ్యక్షులు మోదెం మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యమా పంచాయతీ వాళ్ల సోమరితనమా

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల పంచాయతీ అండ్ రంగసముద్రం పంచాయతీ డివైడర్ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రెటరీ ఫణి రావు ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీనివాస్ పరిశీలించడం జరిగినది లెఫ్ట రైటున్న షాపుల వాళ్ళు చెత్తాచెదారం వ్యర్థాలు డివైడర్ లోపల వేయడం జరుగుతుంది. ఈ వ్యర్థాలను కొందరు షాపు వాళ్లు అగ్గిపెట్టడం జరుగుతుంది దానివల్ల డివైడర్ కొన్న పటిష్టత కోల్పోవడం కాంట్రాక్ట్ మీద నిందలు వేయడం ఫ్యూచర్ లో జరుగుతుంది. కాబట్టి వచ్చే సీజన్ వర్షాకాలం కాబట్టి తడిసి ముద్దయి కుళ్ళి వాతావరణంలో పలు మార్పులు పలు అంటురోగాలు రావచ్చు ప్రజలను అంటురోగాల నుండి కాపాడి త్వరగా డివైడర్ లో ఉన్న చెత్తాచెదారంను తీసివేసి సంబంధిత షాపులు వాళ్లకు నోటీసులు కూడా ఇవ్వవలసిందిగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిమాండ్ చేస్తుంది.

రేపు ఏపీ నూర్ బాషా ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప జిల్లా ఏపీ నూరు బాషా ఎంప్లాయిస్ అసోసియేషన్ 84 /2024 సమావేశం ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పగడాల సిద్దయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్లైండ్ స్కూల్ ఎదురుగా ఉన్న మస్తాన్ కోచింగ్ సెంటర్, డాక్టర్ శుభాకృష్ణ లైన్, శంకరాపురం, కడప లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయిస్, రిటైర్డ్ ఉద్యోగస్తులు హాజరుకావాలని పేర్కొన్నారు. సభను విజయవంతం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ఏర్పాటు, భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలు పైన చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చి గౌరవప్రదమైన కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమాల పైన సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు.

పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసన

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల పని గంటల పెంపును ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ధర్నా నిర్వహించడం జరిగింది ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్ , ఆటో వర్కర్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం స్థానిక రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సికిందర్ , నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ చేయటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రస్థాయి కార్మిక సంఘాలతో ఆ అంశాల పట్ల చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు సరైనది కాదని తప్పుపట్టారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. 8 గంటల పని విధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకి 24 గంటల్లో 8 గంటల పని, 8 గంటల కుటుంబ సేవలు, 8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బడా కార్పొరేట్ సేవల్లో తనమునకలైన రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకే 10 గంటల పని విధాన నిర్ణయమని విమర్శించారు. అదనపు గంటలు కూడా పని చేయవచ్చని, మహిళలు కూడా రాత్రులు డ్యూటీలో కూడా చేయవచ్చని నిర్ణయాలు చేయడమంటే కార్మికులను వెట్టి చాకిరి చేయించుకునే విధానానికి నెట్టివేయటమేనన్నారు. మళ్ళీ బానిస వ్యవస్థకు కార్మికులను బానిస బతుకులకు తీసుకుపోతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు పునరుద్ధరిస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ రాజంపేట ఏరియా భవన నిర్మాణ సంగం నరసింహ. వరంగారి సుబ్రమణ్యం . ఆటో డ్రైవర్ వర్కర్ ప్రిపరేషన్ నాయకులు సురేష్, పెంచలయ్య .సాయి, వెంకటేశు,మల్లికార్జున, మహేష్,మాతయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్,మోటర్ బైక్ పట్టివేత ఒకరు అరెస్టు

అర్బన్ సిఐ కె హేమసుందర్ రావు

విశాలాంధ్ర- రైల్వేకోడూరు:మండలం కేంద్రంలో చోరీకి గురైన ట్రాక్టర్,ఒక మోటర్

బైక్ పట్టుకున్నామని అర్బన్ సిఐ కె హేమసుందర్ రావు పాత్రికేయులకు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.24 మే 2025 న వందవాసి వేంకటేశ్వర్లు చెందిన ట్రాక్టర్,16 జూన్ 2025 న కోడూరు రైల్వే స్టేషన్ దగ్గర మోటర్ బైక్ చోరీకి గురైందని బాధితులు సంగరాజు వెంకటరామరాజు స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారని సిఐ తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అధ్వర్యంలో పోలీస్ టెక్నికల్ టీం,సిసి టివి ఫుటేజ్ టీం లు అహర్నిశలు గాలింపు చర్యలు చేపట్టి ముద్దాయి మాదిగ అరవింద్ ను శుక్రవారం శాంతినగర్ వద్ద పట్టుకుని అరెస్టు చేశామన్నారు.కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.కోర్టు 14 రోజులు రిమాండ్ విధించిందన్నారు.ముద్దాయి కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురం కు చెందిన వాడుగా గుర్తించామన్నారు.ముద్దాయిపై కర్నూలు, అనంతపురం, నంద్యాల జిల్లాలలో 12 కేసులు ఉన్నాయన్నారు. వాహనదారులు,ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని సిఐ కె హేమసుందర్ రావు సూచించారు.

మధుసూదన్ నాయుడుకు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నల్లారి

విశాలాంధ్ర-కలికిరి:పీలేరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు లంకిపల్లి మధుసూదన్ నాయుడుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు గూడూరులో లంకిపల్లి మధు కలవడంతో, స్వీట్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నేడు ప్రపంచ యోగా దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట:యోగా.. మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయింది. యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న నిర్వహించారు. ఆ వేడుకల్లో 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులని నెలకొల్పారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా డే ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఇండియా న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో మొదటిసారి యోగా డే సెలబ్రేట్ చేయగా, రెండోవ అంతర్జాతీయ దినోత్సవాన్ని చండీగఢ్‌లో జరిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 వేల మంది హాజరయ్యారు.మూడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2017లో మూడోవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించారు. ఇందులో 50 వేల మంది భాగస్వామ్యమయ్యారు.నాల్గోవ సంవత్సరం.. 2018లో నాల్గవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఏడాది శాంతికోసం యోగా పేరుతో నాలుగో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇందులో దాదాపు 55 వేల మంది పాల్గొన్నారు.ఐదో యోగా దినోత్సవం..ఇక 2019లో ఐదోసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జార?ండ్ రాజధాని రాంచీలో నిర్వహించారు. ఇందులో కూడా చాలా మంది ప్రముఖులు, యోగా గురువులు సహ 40 వేల మంది పాల్గొన్నారు.

ఆరో యోగా దినోత్సవం..

ఇక కోవిడ్ వైరస్ పెరిగిన నేపథ్యంలో 2020లో ఆరోసారి యోగా దినోత్సవాన్ని ఎవరి ఇళ్ళల్లో వారే నిర్వహించుకున్నారు.ఇలా ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా డే ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ రోజున స్వయంగా యోగా గురువులు, ప్రముఖులు, సెలబ్రిటీలు కూడా వేడుకల్లో పాల్గొని రకరకాల యోగాసనాలు వేసి ఆసనాల విశిష్టతని తెలియజేస్తున్నారు. యోగా అనేది మన జీవితంలో భాగమైతే కచ్చితంగా ఆరోగ్యంగా ఉంటాం. పురాతన కాలం నుంచి యోగాని ఆచరించేవారు. ఈ యోగాసనాలు గొప్పదనం తెలుసు కాబట్టే, విదేశీయులు సైతం యోగాసనాలను ఆచరిస్తున్నారు.రెగ్యులర్‌గా ఆసనాలు వేయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. బాడీ ఫ్లెక్సిబిల్‌గా ఉంటుంది. దీంతో పాటు యోగాని మన జీవితంలో భాగం చేసుకుంటే ఒత్తిడి, ఆందోళనలను తగ్గుతాయి. మనకి వచ్చే చాలా ఆరోగ్య సమస్యలకి యోగాలో పరిష్కారాలు ఉన్నాయి. ఎంతో మంది వీటి గొప్పదనం తెలుసు కాబట్టే రోజూ యోగాసనాలు వేస్తున్నారు. దీంతో యోగా ఖ్యాతి ప్రపంచంలోని నలుదిక్కులకి పాకింది.సూర్య నమస్కారాల యోగాలో ముఖ్యమైన ఆసనం. ఈ సూర్య నమస్కారాలు 12 ఆసనాల కలయికగా ఉంటుంది. దీనిని చేయడం వల్ల చాలా వరకూ బెనిఫిట్స్ ఉంటాయి. యోగాని చేయడం వల్ల మనసుకి, శరీరానికి ప్రశాంతత ఉంటుంది. మొదట్లో ఎంతో ప్రాచుర్యం పొందిన యోగా మధ్యలో కొన్ని రోజులు దాని ప్రభావం తగ్గింది. అయితే, యోగాసనాల ప్రయోజనాల కారణంగా పెరిగిన అవగాహనతో నేడు మళ్ళీ యోగాకి పూర్వ వైభవం వచ్చింది. దీంతో పాటు సెలబ్రిటీలు కూడా యోగా బాట పట్టడంతో ప్రతి ఒక్కరూ యోగాని తమ జీవనంలో భాగం చేసుకుంటున్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉంది కాబట్టే, యోగాకి ప్రత్యేకంగా ఓ రోజుని అంకితం చేశారు.

యోగాంధ్రకు భారీ ఏర్పాట్లు..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉమ్మడి కడప జిల్లాలో యోగాంధ్ర దినోత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. మండల మరియు పట్టణ కేంద్రాలలో అధికారుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించనున్నారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని

పరామర్శించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

విశాలాంధ్ర -అట్లూరు: ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన మృతి చాలా బాధాకరమన్నారు. శుక్రవారం కంచర్ల రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రకాశం జిల్లా కంచర్ల శ్రీకాంత్ స్వగ్రామానికి హుటాహుటిన చేరుకొని కంచర్ల రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మృతిని కుమారుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు మంచూరు సూర్యనారాయణ రెడ్డి మనోధైర్యం కల్పించారు.

మందుబాబు వీరంగం- ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె: ఇంటి ముందు గొడవ చేయొద్దని వారించిన అన్నదమ్ములపై ఓ మందుబాబు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి మదనపల్లె పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. నీరుగట్టువారిపల్లె కొట్టాలపల్లి రోడ్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద నివాసముంటున్న రామాంజులు ఇంటి ముందుకు అర్ధరాత్రి ఓ మందుబాబు వచ్చి గట్టి.. గట్టిగా అరుస్తూ అల్లరి చేశాడు. దీంతో నిద్రలో ఉన్న రామాంజులు (38), అతని అన్న ఆదినారాయణ (40), తమ్ముడు రాజశేఖర్ లు వచ్చి వారించారు. గొడవ చేయకుండా ఇక్కడ నుంచి వెళ్లమని సూచించారు. మద్యం మత్తులో ఉన్న ఆ గుర్తు తెలియని వ్యక్తి తన వద్ద ఉన్న కత్తితో ఆ ముగ్గురిపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు ఏపీ నూర్ బాషా ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా ఏపీ నూరు బాషా ఎంప్లాయిస్ అసోసియేషన్ 84 /2024 సమావేశం ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పగడాల సిద్దయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్లైండ్ స్కూల్ ఎదురుగా ఉన్న మస్తాన్ కోచింగ్ సెంటర్, డాక్టర్ శుభకృష్ణ లైన్, శంకరాపురం, కడప లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయిస్, రిటైర్డ్ ఉద్యోగస్తులు హాజరుకావాలని పేర్కొన్నారు. సభను విజయవంతం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ఏర్పాటు, భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలు పైన చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చి గౌరవప్రదమైన కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమాల పైన సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు.

మీ సేవలు చిరస్మరణీయం:తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రెవిన్యూ శాఖలో నిస్వార్థంగా అందించిన వారి సేవలు చిరస్మరణీయం అని తహశీల్దార్ కె అమర్ నాథ్ కొనియాడారు. శుక్రవారం రెవిన్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రిటైర్డు తహశీల్దార్లు పసుపులేటి స్వామికొండయ్య,సుగవాసి రాజేంద్ర,దార్ల చంద్రశేఖర్, సర్వేయర్ నార్జాల సుబ్బరాయుడు, సీనియర్ అసిస్టెంట్ మొగిలి రామబ్రహ్మం,వీఆర్ఓ పద్మనాభరెడ్డి తదితరులకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ అమర్ నాథ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలసి ఆయురారోగ్యాలతో విశ్రాంత జీవనాన్ని గడపాలని కోరారు. వృద్ధాప్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి, ఎలక్షన్ డిటి గల్లా రమణ, రీసర్వే డిటి మానస,వీఆర్ఓ లు అరవ వెంకటస్వామి, ఈశ్వరయ్య,సుజని,భారతి,యోహాన్,వంశీ, రాముడు,వీఆర్ఏ లు బత్తిన సుబ్రమణ్యం, నాగరాజు, లక్ష్మీకర్, కుమార్, సుబ్రమణ్యం, కంప్యూటర్ ఆపరేటర్లు పెనుగొండ సుబ్బరాయుడు, వెంకటేష్,కిరణ్,అటెండర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు

విశాలాంధ్ర- నందలూరు: ప్రజలకు అందుబాటులో రెవిన్యూ సేవలు ఉన్నాయని తహసిల్దార్ అమరేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవం సందర్భముగా నందలూరు లోని షాదీఖానాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అమరేశ్వరీ మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం విశ్రాంత తహశీల్దార్ జయన్న ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ రెవెన్యూ సంఘం సెక్రటరీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సుభాన్, ఉప సర్పంచ్ ఇబ్బు, ఆర్ఐ సుశీల్, సోమిశెట్టి ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

27న విశ్వహిత లో జాబ్ మేళా

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని మిషన్ కాంపౌండ్ ఎదురుగా గల విశ్వహిత డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , సీడాప్ మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న శుక్రవారం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండంట్ పి.ఉదయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నందు టాటా క్యాపిటల్, అపోలో ఫార్మసీ వంటి కంపెనీ లు పాల్గొంటాయని, 18 యేళ్ళ నుండి 30 యేళ్ళ మధ్య వుండి పదవ తరగతి నుండి పిజి వరకు చదువుకున్న యువతీయువకులు జాబ్ లో పాల్గొనవచ్చని తెలిపారు. జాబ్ మేళా 27వ తేదిన ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9553202509, 6301612761 నెంబర్ ను సంప్రదించండి అని చెప్పారు.

సాయి కీర్తన్‌కు అమరావతి విట్‌లో ఉచిత ప్రవేశం

విశాలాంధ్ర -నందలూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన పి.సాయి కీర్తన్ అనే విద్యార్థికి ప్రతిభ ఆధారంగా స్టార్ ప్రోగ్రాంలో భాగంగా అమరావతి విట్ లో ఉచితంగా ప్రవేశం లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ సాయి కీర్తన్ ఎంపీసీ గ్రూపులో 957 మార్కులతో జిల్లా ప్రభుత్వ కళాశాలల విభాగంలో ప్రథమ స్థానం సాధించాడని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు కీర్తన్ ను ఆదర్శంగా తీసుకొని ఇలా ఎన్నో అవార్డులు ఉన్నత స్థానాలు పొందాలని ఆకాంక్షించారు. నందలూరు కళాశాల అన్ని విధాలుగా విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఈ అవకాశాన్ని స్థానికులు ఉపయోగించుకొని తమ పిల్లలను ఈ కళాశాలలో చేర్పించాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. తమ విద్యార్థికి విట్ అమరావతిలో సీటు రావడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీదేవి, అధ్యాపక బృందం అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. కీర్తన్ తల్లిదండ్రులు విమలమ్మ తండ్రి శ్రీనివాసులు కళాశాలపై నమ్మకం ఉంచినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సాయి కీర్తన్ మాట్లాడుతూ అత్యున్నత శాస్త్ర సాంకేతిక వైపుణ్యం సాధించి ఎదగాలన్నది తన ఆశయమని తన కలను సహకారం చేసుకోవడంలో చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు.

వేటగాళ్ల ఉచ్చులో పడిన రైతు

విశాలాంధ్ర- మదనపల్లె :- వన్యప్రాణులను వేటాడేందుకు వేటగాళ్లు బిగించిన కరెంటు ఉచ్చులో పడి ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం వెలుగు చూసిన ఘటనపై అటవీ శాఖాధికారుల కథనం మేరకు.. తంబళ్లపల్లె నియోజకవర్గం, పెద్దమండెం మండలం, దిగువపల్లికి చెందిన రైతు వి. శ్రీనివాసులు రెడ్డి (58) తన వ్యవసాయ పొలానికి వెళ్లాడు. పొలం గట్టుపైన వేటగాళ్లు తీసిన కరెంటు ఉచ్చులో పడి తీవ్రంగా గాయ పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి కి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైతు సేవలో రెవెన్యూ శాఖ: తహశీల్దార్

విశాలాంధ్ర -అట్లూరు:రెవిన్యూ శాఖ ఏర్పడి నేటికీ రెండు శతాబ్దాలు పైబడిందని ఆనాటి బ్రిటిష్ వ్యవస్థ కు ముందు నుండి నేటి వరకు కూడా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ సేవలు అందిస్తుందని అట్లూరు తహశీల్దార్ పి. సుబ్బ లక్ష్మమ్మ. పేర్కొన్నారు ఉదయం 10 గంటలకు “రెవిన్యూ డే” ను పురస్కరించుకొని అట్లూరు తహశీల్దార్ కార్యాలయం నుండి అట్లూరు గ్రామం వరకు రెవిన్యూ ఉద్యోగులు. డీలర్లు. ప్రభుత్వ అధికారులు. ప్రజాప్రతినిధులు తో కలిసి ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం కార్యాలయం ఆవరణము నందు సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి తహశీల్దారు పి. సుబ్బ లక్ష్మమ్మ. మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని మనిషి యొక్క పుట్టుక నుండి మరణం వరకు రెవిన్యూ వ్యవస్థ తో ముడిపడి ఉందని రైతులకు ప్రజలకు ఎలాంటి సేవలు అందాలన్నా రెవిన్యూ శాఖ కీలకమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాపుదుప్పు మల్లికార్జున రెడ్డి,తంబళ్లగొంది పెద్ద మునిరెడ్డి, నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ సుధా,అల్లం వెంకటసుబ్బయ్య, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణ. మండల సర్వేయర్ వేణుగోపాల్. జూనియర్ అసిస్టెంట్ వేణు గోపాల్. బండెయ్య. సర్వేర్లు వీఆర్వోలు వీఆర్ఏలు. రైతులు డీలర్లు. తదితరులు పాల్గొన్నారు రెవిన్యూ డే ను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా నేడు శుక్రవారం అట్లూరు తహశీల్దారు కార్యాలయం నందు రెవిన్యూ డే ను నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ రమాదేవి అనంతరం బహిరంగ సభ మొదలవగానే ఆ వేదిక మీదకి ఆహ్వానించ లేదు ఇందుకు మనస్థాపం చెందిన ఎంపీపీ. పి. రమాదేవి సభ నుండి బాయ్ కాట్ చేసి వెళ్లిపోయారు. ఇందుకు బాధ్యులు అయినవారు తగు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

సోలార్ రూఫ్ టాప్‌తో గృహాలకు ఉచిత విద్యుత్

సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లులు ఉండవు

మీ విద్యుత్ మీరే ఉత్పత్తి చేసుకోవడం వలన విద్యుత్ బిల్లులు పెరుగుతాయన్న అపోహలు ఉండవు

విశాలాంధ్ర - బద్వేలు : ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద గృహాలకి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పై అవగాహన కల్పించుటలో భాగంగా శుక్రవారం వైస్సార్ కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ బద్వేల్ లోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో బ్యాంకర్లు, విక్రేతలు, ప్రజలతో సమావేశం నిర్వహించి సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఉచిత విద్యుత్ పొందుట గురుంచి తెలియచేసారు. ఉచిత విద్యుత్ పొందాలనుకుంటున్నారా, అతి తక్కువ నిర్మాణ వ్యయం కేవలం 8000 రూపాయలు చెల్లించండి ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి, కేవలం 16000 చెల్లించండి రెండు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి, కేవలం 21000 చెల్లించండి మూడు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండని తెలియచేశారు. సోలార్ రూఫ్ టాప్ పథకం వలన అనేక ప్రయోజనాలున్నాయని తెలియచేస్తూ మొత్తం ఖర్చులో తక్కువ ప్రారంభ పెట్టుబడితో వినియోగదారుడు చిన్న భాగాన్ని మాత్రమే ప్రారంభంలో చెల్లించాల్సి ఉంటుంది, ఇది చాలా మందికి అందుబాటులో ఉండేలా చేస్తుందిని తెలియచేసారు. తక్కువ వడ్డీ రేటుతో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.25% సబ్సిడీ వడ్డీ రేటుతో రుణాలను అందిస్తున్నాయి. ఇది చాలా తక్కువ వడ్డీ రేటు. ఈ ఋణం కేవలం 5 సంవత్సరాలలో తీరిపోతుంది. ఈ రుణానికి సంభందించిన నెలసరి సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ద్వారా సుమారు చెల్లించ వచ్చు.జీవితాంతం ఉచిత విద్యుత్ వస్తుంది అంతేకాకుండా మిగులు విద్యుత్ కు రెండు రూపాయల తొమ్మిది పైసలు వంతున తిరిగి సంస్థ మీకు డబ్బులు చెల్లిస్తుందని వివరించారు. బ్యాంకులు నేరుగా విక్రేతకు చెల్లించడం వల్ల లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుంది. సోలార్ నిర్మాణము పూర్తయిన తరువాత, సబ్సిడీ మొత్తం మీ బ్యాంకు ఖాతాకు 30 రోజులలోపు జమ చేయబడుతుంది. ఈ సబ్సిడీ మొత్తం అంత సుమారు 98000 రూపాయలు మీకు మిగిలిపోతుందిని దీని ద్వారా కొంత ఆర్థిక స్థిరత్వం ఉంటుందని తెలియచేసారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనం నేరుగా వినియోగదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని, అవసరమనుకుంటే ఇ డబ్బుతో బ్యాంక్ రుణ భారాన్ని తగ్గించుకోవచ్చని తెలియచేయశారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ప్రాజెక్టు వ్యయం పై 90% బ్యాంకులు ఎటువంటి పూచీకత్తు లేకుండా శిబిల్ రేటింగ్ బట్టి ఎటువంటి ప్రయాసలు లేకుండా ఓకె రోజులో వేగ వంతంగా ఋణము మంజూరుచేస్తున్నారని తెలియచేసారు. తదుపరి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుచేసుకున్న వినియోగదారులు తమ అనుభవాల గురుంచి మాట్లాడుతూ మాకు నెల వచ్చింది కరెంట్ బిల్ కట్టాలన్న ఆలోచనే లేదని, 99% సోలార్ రూఫ్ టాప్ పై సమస్యలు లేవని మరియు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకొని ఉచిత విద్యుత్ పొందాలని తెలియచేసారు. తదుపరి ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ పై కరపత్రాలు అందించారు.ఈ సమావేశంలో బ్యాంకర్లు, నెడ్ కాప్ డెవెలెప్మెంట్ ఆఫీసర్ యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళయప్ప, అసిస్టెంట్ ఇంజనీర్లు బద్వేల్ పట్టణ ప్రజలు, విక్రేతలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా ఉమ్మడి కడప జిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ పట్టణానికి చెందిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సంస్థాగత ఎన్నికల (అబ్జర్వర్)పరిశీలకుడిగా అధిష్టానం నియమించిన నేపథ్యంలో రాయచోటి పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలే అధినేత నాయకుడిగా ఎవరు ఉండాలి అనేది పార్టీ కార్యకర్తలే నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాటలు గుర్తు చేశారు. రాయచోటి నియోజకవర్గం రూరల్ పరిశీలకులుగా నియమించినందుకు అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. రాయచోటి ఎమ్మెల్యే రవాణా శాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల ప్రకారం రాయచోటి రూరల్ లోని కార్యకర్తల అభిప్రాయాల మేరకు మండల,పట్టణ పార్టీ కమిటీల నియామకాలు చేపడతానన్నారు.

ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

విశాలాంధ్ర -సంబేపల్లె:ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా నేడు జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డిపిఓ రాధమ్మ ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శుక్రవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయ సభా పవనం నందు యోగాంధ్ర కార్యక్రమంపై సమావేశం ఏర్పాటు చేశారు. డిపిఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 115 మంది యోగా ట్రైనర్లచే ఒక్కొక సచివాలయం వద్ద 150 మంది సభ్యులతో యోగా కార్యక్రమం ఉదయం 6నుంచి 8 గంటల వరకు నిర్వహించాలని తెలియజేశారు. యోగ కార్యక్రమంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. జూన్ 21 నిర్వహించే కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులకు తెలియజేశారు

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

విశాలాంధ్ర-సంబేపల్లె:ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, చంద్రశేఖర్ ఉపాధ్యాయులు సుజాతాబాయి, జోసఫ్, రామయ్య, ఉమాదేవి, నబి సాహెబ్, రాపూరి సుజాతలను దుశ్యాలవులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాఠశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన 7 మంది ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రెడ్డి రాణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రీ సర్వే రైతులకు జాయింట్ పట్టాలపై మరో అవకాశం



విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూమి యజమానులు తమ జాయింట్ ఎల్ పిఎం నెంబర్లు విడగొట్టుకోవడానికి మరో అవకాశం కల్పించినట్లు తాహశీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. శుక్రవారం తాహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గురిగింజకుంట, గుట్టపల్లి, గున్నికుంట్ల, నారాయణరెడ్డిపల్లి, రౌతు కుంట, సంబేపల్లి గ్రామాలలో జాయింట్ యజమానులు వారి భూములను విభజన చేయుటకు గతంలో ప్రభుత్వం నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జాయింట్ పట్టాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వసంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులవుతారన్నారు. అన్నదాత సుఖీభవ పథకము వలన ఇబ్బంది పడుతున్న రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

మోటకట్ల హైస్కూల్‌కు బస్సు సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర-సంబేపల్లె: మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం రాయచోటి నుండి మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన బస్ సర్వీస్ ను మోటకట్ల హైస్కూల్ నందు శుక్రవారం తెదేపా నాయకులు వంగిమళ్ళ శివ ప్రసాద్ రెడ్డి, చప్పిడి పద్మజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సర్వీస్ ఉదయం 7 గంటల 45 నిమిషాలకు రాయచోటి నుండి ప్రారంభమై వయా నారాయణరెడ్డిపల్లి, ఎన్టీఆర్ కాలనీ, ముదినేని వడ్డేపల్లి మీదుగా మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చదువుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ, పంచాయతీ సెక్రెటరీ సురేష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెంచలమ్మ, గ్రామ నాయకులుఅమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృత్రిమ కాలు సదస్సు సద్వినియోగం చేసుకోండి

వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లె : చేతన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 29న రాజంపేట లోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు కృత్రిమ కాలు (ఆర్టిఫిషల్ లింబ్స్) సదస్సు జరుగుతుందని వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్యాంపు రోజున కాలు కొలతలు తీసుకొని పదిరోజులు తరువాత రూ.51 వేలు విలువ చేసే ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడునన్నారు. కృత్రికాలు అవసరత ఉన్నవారు కావలసిన కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలలోపు మీ పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు అశోక్ 9014110325,సుబ్బయ్య 9966475742,లక్ష్మీదేవి 6304716822 ఆర్గనైజేషన్ బై చైర్మన్ సూలం లక్ష్మీదేవి, వికసిత్ ఫౌండేషన్, ప్రొద్దుటూరు వై.యస్.ఆర్ కడప జిల్లావారిని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అన్నమయ్య జిల్లాలో కృత్రిమ కాలు కావలసినవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యోగాంధ్ర కార్యక్రమం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: 11వ అంతర్జాతీయ యోగాంధ్ర వేడుకలను శనివారం మండలంలోని చౌటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగాంధ్ర సందర్భంగా చౌటిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 6:30నుండి 8:00గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తప్పక పాల్గొనాలని కోరారు. మన ఆరోగ్య సంరక్షణలో యోగా ఒక భాగంగా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

డీఏడబ్ల్యూ కళాశాల స్థలం ఎలా వచ్చింది :రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇటీవల ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నాపై తీవ్రమైన నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, మరి వరదకు డీఏడబ్ల్యూ కళాశాల స్థలం ఎలా వచ్చిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ అధికారంలో ఉండగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డానని ఆరోపణలు చేస్తున్న వరదరాజుల రెడ్డికి డీఏడబ్ల్యూ కళాశాలకు చెందిన స్థలం దేవరెడ్డి వారిది అని గుర్తు చేశారు. శెట్టి గారికి చెందిన స్థలం ఆనాడు వారి పరిస్థితి బాగాలేక స్థలం కొంత ఇస్తే కళాశాలకు పక్కా భవనాలు, అభివృద్ధి చేస్తాం అని అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి ద్వారా అప్రువల్ తీసుకొచ్చినందుకు 2 ఎకరాల స్థలం మీరు తీసుకోలేదా అని ప్రశ్నించారు. ఆ రెండు ఎకరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం చేపడుతున్నారు కదా అని గుర్తు చేశారు. అలాగే తాళ్లమాపురం గ్రామంలో నిమ్మకాయల సుధాకర్ రెడ్డి స్థలం కొనుగోలు చేసి ఫ్లాట్లు అమ్ముతుండగా అది చెరువు భూమి అని పిటిషన్ పెట్టి అధికారులు అప్రూవల్ ఇవ్వకుండా అడ్డుకొని రూ.6కోట్లు డబ్బులిస్తే అప్రూవల్ చేయించలేదా అని ప్రశ్నించారు. విజయవాడలో స్థలం కోసం బ్రాహ్మణెన్ని చంపలేదా, ఆర్థిక లావాదేవీల కారణంగా శివగణేష్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి దాడి చేయలేదా అలాగే ఈవి సుధాకర్ రెడ్డిని కట్టేసి కొట్టలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఎస్ఎస్ మాల్‌కు సంబంధించిన 5కోట్ల 70లక్షలు మున్సిపాల్టీకి పన్నులు ఎందుకు చెల్లించలేదు. 1+1 ధమాకా ఏమైంది, 1+1 ధమాకా వల్ల ఎంతమంది ఇబ్బంది పడ్డారు. మీ వ్యాపారం కోసం ఎర్ర చంద్ర ఇళ్లు కుదవ పెట్టలేదా గత 18సంవత్సరాలుగా అప్పులు తీసుకున్న వారికి ఏ మేరకు చెల్లించారని సూటిగా ప్రశ్నించారు. మేము బాకీ ఉంటే మా ఆస్తులు అమ్మి ఆస్తులు చెల్లిస్తున్నామన్నారు. మరి మీరు బాకీ ఉన్న వారికి అలా ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు ప్రజలకు ఎవరు ఎలాంటి వారో అందరికి తెలుసు అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వెంకటసుబ్బారెడ్డి, అనిల్‌కుమార్, అంజి, రాగులశాంతి, గుర్రం లావణ్య, గోపవరం ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్రా రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో

యోగాంధ్రపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శుక్రవారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాంధ్రపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయడానికి తమ భాగస్వామ్యాన్ని అందించాలి. యువత ఈ తరహా ఆరోగ్యకర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యోగ అనేది దివ్యమైన ఔషధం. ఇది మన జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలను నియంత్రించి, మనస్సును శుద్ధి చేస్తుంది. యోగ సాధన ద్వారా వాక్శుద్ధి, కర్మశుద్ధి లభిస్తాయి. దీన్ని అనుసరిస్తే ఉత్తమ వ్యక్తిత్వం మానసిక ప్రశాంతత సాధ్యమవుతాయని వివరించారు. ర్యాలీ బస్టాండ్ సర్కిల్, కంసలి వీధి, ఠానా కూడలివద్దగా సాగి బంగ్లా సర్కిల్ వద్ద ముగిసింది. అనంతరం జాయింట్ కలెక్టర్ గారు విద్యార్థులతో ఆరోగ్య భారత్ సాధన కోసం ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినాథ్ రెడ్డి, మొహమ్మద్, వాసవి యోగా కేంద్ర సభ్యులు కూనా కృష్ణదేవరాయులు, యోగా గురు సుదర్శన్, అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి, వీఆర్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా.వి.వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర కళాశాలల విద్యార్థులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

8 గంటల పనిదినాలను కొనసాగించాలి

సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలో కార్మికుల పనిగంటలు 8గంటల నుండి 10 గంటలకు పెంచడం దుర్మార్గమైన చర్య అని,8 గంటల పనిదినాలనే కొనసాగించాలని , మహిళా కార్మికులకు షిఫ్ట్ వంటి చట్ట సవరణలు వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం ఏఐటీయూసీ - మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపు చేయాలని, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చలపతి నాయుడు, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు వాసు, జానకి, ఇంద్రాణి రాధ, ప్రసాద్ నాయక్,పి.నరసింహులు, పాల్గొన్నారు.

జగన్ ప్రజాస్వామ్యానికి ప్రమాదం

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లె :- వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని,ఏపిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా మాజీ సీఎం వివాదాస్పద యాత్రలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజకీయాల్లో హింసకు స్థానం లేదన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజిక వర్గాన్ని వేధించి ఇతర వర్గాలకు దూరం చేసి, నేడు ప్రేమ ఒలకబోసినా ప్రజలెవ్వరు నమ్మరన్నారు. రాజారెడ్డి ఆలోచనతో రాజకీయాలు చేస్తే రాష్ట్ర ప్రజలు సమర్థించరని హితవు పలికారు. అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి నిరాశ నిస్పృహలతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించి లబ్ధిపొందాలని ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇదే పద్ధతిలో ముందుకు సాగితే వైసీపీ పార్టీని అందరూ వీడి జగన్ గా ఒక్కడివే మిగిలిపోతావని హెచ్చరించారు. ఫ్యాక్షన్ రాజకీయాలను పెంచి పోషిస్తున్న వైయస్ ఆర్సీపీని, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాజకీయాల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి ఇలాంటి విధానాలు విడనాడి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నరసింహ రెడ్డి,ఎమనోహర్ రెడ్డి, రామాంజులు, రామచంద్ర నాయుడు లు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద శనివారం సందర్భంగా నేడు మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పుణ్యకార్యంలో తన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని కోరారు.

స్టీల్ ప్లాంట్‌పై మళ్లీ మాట తప్పిన చంద్రబాబు

డాక్టర్ నర్రెడ్డి తులసీ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ మాట తప్పారని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసీ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పదమూడవ షెడ్యూల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మించాలి. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఉంటే ఈ పాటికి నిర్మించబడి ఉండేదని, కానీ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైకాపా పార్టీలు అధికారంలోకి రావడంతో ఇప్పటి వరకు నిర్మాణాలకు నోచుకోలేదని అన్నారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో మైలవరం మండలంలోని ఎం.కంబాలదిన్నె గ్రామం వద్ద 3892 ఎకరాల్లో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పేరుతో టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. కానీ ఒక్క రూపాయి పని కూడ అక్కడ జరగలేదన్నారు. ప్రభుత్వం మారింది, జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ల పల్లి వద్ద 3200ఎకరాల్లో ఏపీ హై గ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ పేరుతో జగన్ టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. పనులు మాత్రం జరగలేదు. 2023 ఫిబ్రవరి 15న మళ్లీ అదే చోట ముఖ్యమంత్రి జగన్ జిందాల్ స్టీల్ వర్క్స్ పేరుతో మళ్లీ శంఖుస్థాపన చేశారు పనులు మాత్రం జరగలేదు. ప్రభుత్వం మారింది చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు, 2025 జూన్ 12లోపల జిందాల్ కంపెనీ పనులు ప్రారంభిస్తుందని, 3500మందికి ఉపాధి కల్పిస్తుందని, మొదటి ఫేస్‌లో రూ.4500కోట్లు, రెండవ ఫేస్‌లో రూ.4500కోట్లు పెట్టుబడి పెడుతుందని చెప్పారు అని ఆయన చెప్పిన కాల పరిమితి ముగిసిందని అన్నారు. మహానాడులో ఆయన చెప్పినట్లు పనులు ప్రారంభం కాలేదు. చంద్రబాబు మళ్లీ మాట తప్పారు. కొంచెం ఆలస్యమైనా మాట నిలబెట్టుకోవాలని తులసీ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తు సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ తప్పక నిర్మిస్తుందని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పూల నజీర్, కాంగ్రెస్ నాయకులు షంషీర్, అలీ, మన్సూర్, మహబూబ్ బాషా, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను పరామర్శించిన పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు: పొట్టి శ్రీరాములుజిల్లా కందుకూరు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. శాసనమండలి విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఒక కుటుంబ పెద్ద అయినా చనిపోతే ఆ బాధ ఎలా ఉంటుందో తెలుసునని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కొనియాడారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక స్టేట్ బ్యాంక్ (మెయిన్) లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వ్యవస్థాపకులు కామ్రేడ్ తారక్ నాథ్ 21 వ వర్ధంతి సందర్భంగా 10 నిరుపేదల కుటుంబాలకు నిత్యావసరాల సరుకులను పంఇణీ చేశారు. వీటిని లోకల్ సెక్రటరీ లు మహమ్మద్ రఫీ,అన్వేష్ రెడ్డి, జిలాని బాషా, గంగాధర్ రావు,ఓబులేసు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ తారక్ నాథ్ బ్యాంక్ ఉద్యోగులకు, వినియోగదారులకు ఆయన అందించిన చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, శిరీష, శ్రీలేఖ, మౌనిక, రాఘవేంద్రారెడ్డి, రాజశంకర్ రెడ్డి, చాంద్ బాషా, మనోజ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలించిన చైర్మన్, తహశీల్దార్

విశాలాంధ్ర- పీలేరు : కె.వి పల్లి మండలం పీలేరు పించా రహదారి పక్కనున్న వ్యవసాయ రైతు మార్కెట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, వైస్ చైర్మన్ పి సురేందర్ రెడ్డి, కె.వి పల్లి మండలం తహశీల్దార్ వరప్రసాద్, వీఆర్వో వెంకటరమణారెడ్డి లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కె.వి పల్లి మండలం, పంచాయతీలో నున్న రైతు మార్కెట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి మండలంలో ఉన్న రైతులకు అందుబాటులో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సందర్శించారు అనంతరం అక్కడ ఉన్న స్థలాన్ని పరిశీలించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి రైతులకు అన్ని విధాలుగా అందు బాటులో కార్యాలయం నిర్మించాలని మండలంలో ఉన్న రైతులకు సకాలంలో అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రభుత్వం తరఫున కార్యకలాపాలు చేపట్ట నున్నట్లు తెలిపారు.

ఐటిఐ సీట్లకు దరఖాసుల ఆహ్వానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలోని కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐలో మిగిలి వున్న సీట్లుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. వేంపల్లి ఐటిఐలో ఫిట్టర్ సివిల్ వెల్డర్ డీజిల్ మెకానిక్, ప్లంబర్ కోర్సులు ఉన్నాయన్నారు. ప్లంబర్ కోర్సులో చేరడానికి 8వ తరగతి చదివి ఉండాలని మిగిలిన వాటికి 10వ తరగతి పాస్ అయివుండాలన్నారు. రెండవ విడత అడ్మిషన్స్కు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని జులై 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవా లని జులై 23ఇంటర్వ్యూలు వేంపల్లి ఐటిఐలో వుంటాయని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఉందని రెండు సంవత్సరాలలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నందున ఫిట్టర్ వెల్డర్ కోర్స్ లకు ఉద్యోగ అవకాశలు ఉన్నాయని తెలిపారు. రైల్వే ఆర్ టీసిలో డీజిల్ మెకానిక్ అభ్యర్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్లంబర్ కోర్స్ చేసిన వారికి గ్రామ పంచాయతీలు మునిసిపల్ కార్యాలయం లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఐటిఐ చదివిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు బాగా ఉన్నాయని తల్లి తండ్రులు అలోచించి తమ పిల్లలును చేర్చాలని కోరారు.

నేడు చిన్నకుడాలలో గజ్జెపూజ మహోత్సవం

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని చిన్నకుడాల గ్రామంలో శనివారం గజ్జెపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. రాత్రి 8 గంటలకు కలశ పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మహాభారతము, జానపదం, పాటలతో తెల్లవార్లు కోలాటం కార్యక్రమం ఉంటుందన్నారు. మరుసటి ఆదివారము ఉదయం 6 గంటలకు మహా మంగళహారతితో కోలాటం ముగుస్తుందని ఈ కార్యక్రమానికి అభిమానులు, కళాకారులు, అందరూ వచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కె.అంకయ్య, అంజనప్రసాద్లు కోరారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా గౌరవ ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణములోని ఆటో డ్రైవర్లకు పోలీస్ స్టేషన్లో మీటింగ్ ఏర్పాటు చేసి వారు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని మరియు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని మరియు ప్యాసింజర్లతో మర్యాదగా ప్రవర్తిస్తూ ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదన్నారు. నియమ, నిబంధనలను ఉల్లంఘించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని రాయచోటి అర్బన్ సీఐ,బీవీ చలపతి తెలియజేశారు.

భానుడితో దోస్తీ -బిల్లులకు స్వస్తి

'సూర్యఘర్' ఏర్పాటుకు పలువురి ఆసక్తి - ఎర్రగుంట్ల సబ్‌డివిజన్ పరిధిలో 5845 దరఖాస్తులు -ఇప్పటి వరకు 65 మందికి ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విద్యుత్ బిల్లు వాచిపోతోందా..తరచూ అంతరాయాలతో అవస్తలు తప్పడం లేదా..సరఫరాలో హెచ్చుతగ్గులతో విసిగిపోయారా..ఇలాంటి ఇబ్బందులు తప్పేందుకు సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతోంది విద్యుత్ శాఖ. రాయితీలు, ప్రత్యేక సౌకర్యాలతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటే బిల్లులకు స్వస్తి పలకవచ్చని అధికారుల సూచిస్తున్నారు. ఇప్పటికే పలువురు ఏర్పాటు చేసుకోగా..మరింత మంది ముందుకు రావాలని కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, సాధారణ విద్యుత్ వాడకం తగ్గించడం, సౌర విద్యుత్ వినియోగం పెంపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక ఏడాదిలో సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించింది. ప్లాంటు ఏర్పాటు చేసుకుంటే రాయితీ అందించనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా అవకాశం కల్పిస్తుండగా ఇతరులకు 1కిలోవాట్కు రూ.30వేలు, 2కిలోవాట్లకు రూ.60వేలు రాయితీ కల్పించిన ప్రభుత్వం అంతకుమించి ఏర్పాటు చేయదలచిన గృహ యజమానులకు రూ.78వేలు రాయితీ వెసులుబాటు కల్పించింది. రెండు కిలో వాట్ల నుండి పైబడి వినియోగించుకోదలచిన బీసీ సామాజిక వర్గానికి మరో 20వేలు రాయితీ అవకాశం కల్పించింది.

నిబంధనలు సరళతరం

గతంలో కంటే నిబంధనలను సరళతరం చేశారు. రిజిస్ట్రేషన్, మీటర్ ఛార్జీలను తొలగించారు. రాయితీ నాలుగైదు రోజుల్లోనే పడేలా చర్యలు తీసుకున్నారు. మిగిలిన సొమ్మును బ్యాంకుల ద్వారా రుణంగా పొందవచ్చును. యూనిట్లు ఏర్పాటు చేసే వెండర్ల సంఖ్య సైతం పెరిగింది. విద్యుత్‌శాఖ ఎర్రగుంట్ల సబ్‌డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల, కమలాపురం, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలో ఇప్పటి వరకు 5845 మంది దరఖాస్తులు చేసుకోగా ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాలను మినహాయిస్తే ఇతరులు 240 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యుత్ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు 65 మంది ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

నేడు పీఎం సూర్యఘర్‌పై అవగాహన: డీఈఈ కిరణ్‌కుమార్

స్థానిక వేంపల్లె రోడ్డులోని విద్యుత్‌శాఖ డీఈఈ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 10.30గంటలకు ప్రధానమంత్రి సూర్యఘర్ -ముక్త్ బిజిలీయోజన పథకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.కిరణ్‌కుమార్ తెలిపారు. సదస్సులో ఈఈ కెవివి రమణారెడ్డి పాల్గొని సోలార్ వినియోగం ద్వారా చేకూరు ప్రయోజనాలు, విద్యుత్ బిల్లులు తగ్గించడం వంటి అంశాలపై వివరించడం జరుగుతుందని కిరణ్‌కుమార్ తెలిపారు. ఎర్రగుంట్ల సబ్‌డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల, కమలాపురం, వీరపునాయునిపల్లె మండలాల ప్రజలతోపాటు పీఎం సూర్యఘర్ దరఖాస్తుదారులు, వినియోగదారులు తప్పక హాజరుకావాలని డీఈఈ సూచించారు.

రాజమ్మపై దాడి చేసిన వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కలకడ మండలం. బాటవారిపల్లి బీసీ కాలనీ వడ్డెర కులానికి చెందిన సోంపల్లి రాజమ్మ పై దాడి చేసిన కలకడ వీఆర్వో పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు.స్థానిక రాయచోటి సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలకడ మండలం బాటవారి పల్లి బీసీ కాలనీకి. వడ్డెర కులానికి చెందిన సోంపల్లి రాజమ్మ భర్త శివయ్య అనే మహిళ సోంపల్లి రాజమ్మ కలకడ మండలం తహసిల్దారు కార్యాలయం లో బాటవారి పల్లి వీఆర్వో షాజహాన్ వద్దకు పోయి మా నాన్న పేరు మీద ఉన్న భూమి నా పేరు మీద రాయించాలని అడిగినందుకు సోంపల్లి రాజమ్మను మెడ పట్టుకొని బయటికి దొబ్బేసి ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అంటూ నూటికి వచ్చినట్లు మహిళ అని కూడ చూడకుండా అసభ్యకరంగా దుర్భాసలాడి భయభ్రాంతులకు గురిచేసిన బాటవారిపల్లి వీఆర్వో షాజహాన్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఆమే తండ్రి శివద్దయ్య పేరుతో 95 సెంట్లు భూమి ఉందన్నారు అందులో కాల్వకు 50. సెంట్లు పోయిందన్నారు. కాల్వకు పోయిన బూమికి వచ్చిన డబ్బులు రాజమ్మకు రానీయకుండా వేరేవారికి తప్పుడు అగ్రిమెంట్ రాసి డబ్బులు వేరే వారికి వచ్చేలా చేశాడని బాధితురాలు వాపోయిందన్నారు. తక్షణమే బాటవారి పల్లి వీఆర్వో షాజహాన్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య రమణ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు భాగవత పఠనం

విశాలాంధ్ర- లింగాల: లింగాల మండలం పెద్దపుడాల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చేపట్టిన భాగవత పఠనం శుక్రవారం ఐదో రోజుకు చేరింది. పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పవిత్ర భాగవత పఠనం కార్యక్రమం మరో రెండు రోజులపాటు కొనసాగుతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అన్నదాత సుఖీభవ పథకాన్ని అందరికీ వర్తింపచేయాలి

23న కడప కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందించనున్న పెట్టుబడి సాయాన్ని అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు కర్షకులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశం నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ చుక్కల భూములు, ఇనామ్ భూములు, డీకేడి భూములున్న రైతులను అనర్హుల జాబితాలో చేర్చడం దారుణమన్నారు. ఆయా రైతులు ఇప్పటి వరకు గత ప్రభుత్వ హయాంలో కూడా రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయం పొంది ఉన్నారని ఆయన తెలియజేశారు. సదరు రైతులకు అన్యాయం చేయాలని ప్రబుత్వం తలంచడం అత్యంత దుర్మార్గమన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు 23వ తేదీన జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం జిల్లా సమితి సభ్యులు చిన్నపురెడ్డి, రైతులు రాజశేఖర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-లింగాల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పలువురు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ లలో ఇతర పాఠశాలలకు బదిలీ అయిన నలుగురు లింగాల హైస్కూలు ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులు, సహఉపాధ్యాయులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈసందర్భంగా పాఠశాలలో అత్యంత ప్రతిభావంతులైన శశిధర్, యశ్వంత్‌రెడ్డి విద్యా ర్థులకు వ్యాయామోపాధ్యాయులు రమేష్ రెడ్డి టీచర్ జయలలిత దంపతులు రూ.5వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు.అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు పని గంటలు తగ్గించాలి

విశాలాంధ్ర -రాజంపేట : ఉద్యోగులు కార్మికులకు పని గంటలు తగ్గించాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి రమణ డిమాండ్ చేశారు. కార్మికులు రోజుకు 10 గంటలు పనిచేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం ఆర్అండ్బి బంగ్లా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వి.వి. రమణ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చి కార్పొరేట్లకు ఊడిగం చేయించుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. మహిళలకు రాత్రివేళలో విధులు కల్పించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. కార్మికులకు పని భారం పెంచే 10 గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మిదేవి, ప్రసాద్, ఎం.రమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం కార్యక్రమంలో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటి పట్టణం సాయిబాబా గుడి ఎదురుగా ప్రజలకోసం ప్రశ్నించే గొంతుక ఖాదరూన్ ముద్దులకుమారుడు మహమ్మద్ నవాజ్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ మిత్రుడు ఖాదరూన్ కుటుంబంలో చాలా విషాదకరమైన సంఘటన జరిగింది. దేవుని నిర్ణయాన్ని ఎవ్వరం మార్చలేము. ఖాదరన్ తన కుమారుడి జ్ఞాపకార్థం ఆత్మశాంతి కోసం పేద ప్రజల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామం. ఈ రక్తదాన శిబిరంలో ఖాదరూన్ శ్రేయోభిలాషులు పాల్గొని రక్తదానం ఇవ్వడం సంతోషించదగ్గ విషయం, తన కుమారుడు లేని లోటును ఇలా పేద ప్రజలకు మంచి కార్యక్రమాలు చేస్తూ గడపాలని ఆ దేవుడు ఖాదరూన్ కి ఇంకా ధైర్యం ఇచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడానికి తోడుగా ఉండాలని కోరుకుంటున్నాను.

కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో

నీరు-మీరు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడపలోని ప్రభుత్వ పురుషుల (అటానమస్) కళాశాలలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "నీరు-మీరు" అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీందర్ నాథ్ అధ్యక్షత వహించి, నీటి సంరక్షణ ప్రాముఖ్యతను గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవడం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వృక్షశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులను కాపాడుకోవడం, పరిశుభ్రమైన నీటిని ఉపయోగించడం పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. ఈ అవగాహన సదస్సులో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంకాల నాగరాజు, రమేష్ యాదవ్, శివరామకృష్ణతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీబీ డిపార్మెంట్లోని బ్రహ్మయ్యపై చర్యలు తీసుకోవాలి:ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణం లోని సీమాంక్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎస్టిఎల్ఎస్ బ్రహ్మయ్య పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దుళ్ళపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సీమాంక్ ఆసుపత్రిలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరా లుగా బద్వేల్ పట్టణంలోని సీమాంక్ హాస్పిటల్ లో క్షయ వ్యాధి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఎస్టిఎల్ఎస్ బ్రహ్మయ్య సరిగా విధులకు హాజరు కాకుండా కడప కేంద్రంలోని ఒక హాస్పిటల్లో ప్రైవేట్ లాబ్ పెట్టుకొని ల్యాబ్లో పని చేసుకుంటూ బద్వేల్లో విధులకు నెలలో కేవలం ఒకటి రెండుసార్లు మాత్రమే హాజరవుతూ ఎవరైనా టీబీ వ్యాధిగ్రస్తులు నమూనాలు ఇస్తే ఆ శాంపిల్స్ని భద్రత లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అతనికి బద్వేల్ నియోజకవర్గంతో పాటు దువ్వూరులో కూడా విధుల్లో ఉన్నప్పటికీ ఇక్కడ ఎటువంటి రిజిస్టర్ లో రాయకుండా ఎఫ్ఆర్ఎస్ ను కూడా తప్పుదోవ పట్టించి విధులకు రావడంలేదని వారు ఆరోపించారు. ఇతనిపై అధికారుల చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా తనదే అధికారం అంటూ విధులకు హాజరు కావడం లేదు. కాబట్టి జిల్లా వైద్యశాఖ అధికారులు బ్రహ్మయ్య పై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మధు శివకుమార్ కుమార్ పాల్గొన్నారు.

పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ అభ్యంతరం ఏమిటో..?



విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపాదిత పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ అభ్యంతరం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పేరిట యాత్ర చేపట్టారు. గోదావరి జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నది ఆయన ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ ఈ అంశం తెలంగాణ అభ్యంతరం చెబుతుండగా, గోదావరి జలాలను ఇరు రాష్ట్రాలు వాడుకునే స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెబుతున్నారు. పోలవరం - బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టుపైన తెలంగాణ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు ,తెలంగాణ ప్రభుత్వం రాద్ధాంతం చేయడం, రచ్చ చేయడం అనవసరమని మేధావులు, న్యాయకోవిదులు, రాజకీయ సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. సముద్రంలో బంగాళాఖాతంలో కలిసిపోయే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే ఎగువ రాష్ట్రమైన తెలంగాణకు వచ్చిన ఇబ్బంది ఏమిటి.. ? ఇంకా పైనున్న రాష్ట్రాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాబట్టి పోలవరం బనకచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టు మీద తెలంగాణ రాష్ట్ర రాజకీయ పార్టీలు ,తెలంగాణ ప్రభుత్వము రాద్ధాంతం చేయడం ,రచ్చ చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ఈ ప్రాజెక్టు అంచనా విలువ ప్రస్తుతం రూ. 81900 కోట్లు. ఇలాంటి పరిస్థితుల పరిణామాల నేపథ్యంలో తెలంగాణలో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం తెరపైకి వస్తోంది. తెలంగాణలో కృష్ణా నదిపై పాలమూరు - రంగారెడ్డి (90 టీఎంసీలు) దిండి (30 టీఎంసీలు) రెండు ప్రధాన ఎత్తిపోతల పథకాలను చేపట్టింది. అక్రమంగా చేపట్టిన ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎడారిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణలో చేపట్టిన అక్రమ నిర్మాణ ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అడ్డుకోవాలని, అలాగే పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేయాలని రాయలసీమ రైతులు, న్యాయకోవిదులు, మేధావులు, సామాజిక రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

ఘాట్లో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-తొండూరు: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం నుంచి ప్రొద్దుటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. తొండూరు మండలం మల్లెల ఘాట్ వద్ద మలుపులో అదుపు తప్పి బస్సు లోయలోకి జారింది. అయితే పెద్ద రాయిని గుద్దుకుని ఆగిపోవడంతో 30 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా వారు డ్రైవర్లకు సూచించారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవరచుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని టిడిపి మండల పరిశీలకులు రఘునాథరెడ్డి, టిడిపి ఇన్చార్జి బిటెక్ రవి సతీమణి లతారెడ్డిలు అన్నారు. స్థానిక ఎస్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో సింగారెడ్డి సుబ్బమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి తన తల్లి పేరు మీద పేదలకు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ సేవాగుణం అనేది అందరిలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఎంఆజ్ వెంకటరామిరెడ్డి, టిడిపి నేతలు తెలంగాణ వలి, సింగారెడ్డి రఘునాథ్ రెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమకుమార్, తక్కల షరీఫ్, శివ, జబిబుల్లా, దక్కా రమేష్, బాలకృష్ణారెడ్డి, పీరా సాహెబ్, వీరభద్ర, ఉపాధ్యాయులు సుకన్య, సంఘమేశ్వర రెడ్డి, ధర్మారెడ్డి, నాయుడు తో పాటు నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లాసెట్ ఫలితాలలో పీలేరు విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

విశాలాంధ్ర- పీలేరు : ఏపీ లా సెట్ విడుదల అయిన ఫలితాలలో పీలేరు విద్యార్థిని పి. గిరీష్మ స్టేట్ లోనే ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఈ మేరకు పీలేరు పట్టణంలోని ప్రముఖ న్యాయవాది జయశేఖర్ కుమార్తె గిరిష్మా పట్టణంలోని శ్రీ నారాయణ విద్య సంస్థలో నర్సరీ నుండి పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించినది తరువాత పీలేరు పట్టణంలోని ప్రముఖ అగ్రగామి సంస్థ అయిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో సిఈసి గ్రూప్ నందు 987/1000 సాధించి స్టేట్ లోనే ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు ఏపీ లా సెట్ లో జరిగిన 5 సంవత్సరాల లా కోర్స్లో ప్రవేశం కొరకు స్టేట్ లోనే ఫస్ట్ ర్యాంక్ సాధించింది.ఈ మేరకు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి, కరెస్పాండెంట్ సుధానంద రెడ్డి, డైరెక్టర్స్ జనార్దన్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, చంద్రశేఖర్ నాయుడు, ప్రముఖ న్యాయవాదులు, హర్షం వ్యక్తం చేశారు.

దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే

వికసితభారత్ లక్ష్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: 2047 వ సంవత్సరం నాటికి భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే వికసిత భారత్ లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. వాల్మీకిపురం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం యొక్క గొప్పతనాని చాటడమే వికసిత భారత్ ముఖ్యమని ఆయన తెలిపారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య మాట్లాడుతూ మన దేశం అభివృద్ధి చెందడానికి వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా అవసరమైన ప్రణాళికలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రచించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ మాదే పిల్ల స్వామి నాయక్ వాల్మీకిపురం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య మదనపల్లి రూరల్ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి రెడ్డి శేఖర్ గౌతమ్ చందు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు పునఃప్రతిష్టించాలి

బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్

విశాలాంధ్ర - పీలేరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈయన నేడు స్థానిక బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ కె.విపల్లి మండలం, గర్నిమిట్ట పంచా యతీ ,మల్లారపు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితులకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారు బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమన్నారు. అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయి లో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించి చలో కె. వి. పల్లి పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, గుండ్లూరు రవీంద్ర,ముల్లంగి గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో చేరు విద్యార్థులకు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్ర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరే విద్యార్థులకు ఆహ్వానం పలుకుతున్నామని మైదుకూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి సుబ్బారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి జరగనున్న పాలిసెట్ కౌన్సెలింగ్ సందర్భంగా మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ నందు ఉన్న సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కెమికల్, మెటలర్జీ , కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకి విద్యార్థులకు ఆహ్వానం. ఈ పాలిటెక్నిక్ నందు ప్రవేశం కోరు విద్యార్థులు మా పాలిటెక్నిక్ కోడ్ ఎంవైడీకే ను ఎంపిక చేసుకొని (బ్రాకెట్ నందు పొందుపరిచిన) తగిన కోర్సులను ఎంచుకోవచ్చును. అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిరంతర, ప్రత్యేక వ్యక్తిగత పర్యవేక్షణ ఈ పాలిటెక్నిక్ విశిష్టత. మొదటి సంవత్సరంలోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ డిప్లొమాలో రాష్ట్రంలోనే ప్రధమ రాంకు సాధించిన మా విద్యార్థి పి.అనంతసేన. విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కలదు. ప్రభుత్వ నియమనిబంధనల మేరకు స్కాలర్షిప్ ఫీజ్ రీయంబర్స్‌మెంట్ కూడా కలదదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పై సౌకర్యములను వినియోగించుకొని సరైన విద్యను అభ్యసించి బంగారు జీవితాన్ని పొందగలరని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి సుబ్బారావు తెలిపారు.

రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ లో రెవెన్యూ దినోత్సవం ను ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి రెవెన్యూ శాఖపై పని తీరుపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గోపవరం, బి కోడూరు, పోరుమామిళ్ల, బ్రహ్మంగారిమఠం తాసిల్దార్లు, అన్ని మండలాల వీఆర్వో వీఆర్ఏ లు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: రెవిన్యూ దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్లలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా పోరుమామిళ్ల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ బోర్డు 1786 జూన్ 20 తేదీన ప్రాధాన్యత సంతరించుకున్నదని ఆ రోజులు పురస్కరించుకొని రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం నుండి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవిన్యూ దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా శుక్రవారం జూన్ 20వ తేదీ పోరుమామిళ్లలో రెవెన్యూ సదస్సు నిర్వహించుకుంటున్నామని రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టే సర్వీసుల గురించి సిబ్బందికి వివరించారు. అవి రెవిన్యూ డికార్డు మైంటైన్స్, ప్రజలకు అవసరమయ్యే 60 రకాల సర్టిఫికెట్స్ ఇన్కమ్, క్యాస్ట్, డెత్, బర్త్, మొదలైన రకాల సర్టిఫికెట్స్‌ను, ఇతర శాఖలకు సంబంధించి ఎలక్షన్స్, సివిల్ సప్లయర్స్, ప్రోటోకాల్ డ్యూటీస్, నాలా యాక్ట్, రెవెన్యూ రికవరీ యాక్ట్, భూ సేకరణ అనగా వివిధ రకాల శాఖలకు భూసేకరణ అవసరమైనప్పుడు కల్పించడం, రెవిన్యూ శాఖ నిర్వహిస్తున్నదని తెలిపారు. అలాగే మండలంలోని రైతులకు ఎటువంటి సమస్య అయినా త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులకు తెలియజేశారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు అందరూ పాల్గొన్నారు.

మీ సేవలు చిరస్మరణీయం - తహాశీల్దారు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రెవిన్యూ శాఖలో నిస్వార్థంగా అందించిన వారి సేవలు చిరస్మరణీయం అని తహశీల్దార్ కె అమర్ నాథ్ కొనియాడారు. శుక్రవారం రెవిన్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రిటైర్డు తహశీల్దార్లు పసుపులేటి స్వామికొండయ్య, సుగవాసి రాజేంద్ర,దార్ల చంద్రశేఖర్, సర్వేయర్ నార్జాల సుబ్బరాయుడు, సీనియర్ అసిస్టెంట్ మొగిలి రామబ్రహ్మం,విఆర్ఓ పద్మనాభరెడ్డి తదితరులకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అమర్ నాథ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలసి ఆయురారోగ్యాలతో విశ్రాంత జీవనాన్ని గడపాలని కోరారు. వృద్ధాప్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మిదేవి, ఎలక్షన్ డిటి గల్లా రమణ, రీసర్వే డిటి మానస,విఆర్ఓ లు అరవ వెంకటస్వామి, ఈశ్వరయ్య,సుజని,భారతి,యోహెూన్,వంశీ, రాముడు,విఆర్ఏ లు బత్తిన సుబ్రమణ్యం, నాగరాజు, లక్ష్మికర్, కుమార్, సుబ్రమణ్యం, కంప్యూటర్ ఆపరేటర్ లు పెనుగొండ సుబ్బరాయుడు, వెంకటేష్, కిరణ్, అటెండర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బి.మఠం మండలానికి ఇన్చార్జి ఎంపీడీవో వీర కిషోర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల ప్రజా పరిషత్ కార్యాలానికి ఇన్చార్జ్ అధికారిగా వీర కిషోర్‌ను ప్రభుత్వం ఉత్తరాల మేరకు జిల్లా అధికారులు ఆదేశాలతో బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధి ఇన్చార్జి అధికారిగా వీర కిషోర్‌ను నియమించినట్లుగా ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఆయన బాధ్యతలను చేపట్టినట్లు తెలిపారు. చాపాడు మండలం అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకోవడం గతంలో కూడా ఇన్చార్జిగా పనిచేయడం జరిగిందని బ్రహ్మంగారిమఠం అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి బదిలీపై అట్లూరు మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానానికి ఇన్చార్జి అధికారిగా బాధ్యతలు ఇచ్చినట్లుగా తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని నేడు జరగబోయే యోగా దినోత్సవం అని అన్ని గ్రామ పంచాయతీలో విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇవ్వడం జరిగిందని శుక్రవారం ఉదయం అన్ని సచివాలల్లో యోగా దినోత్సవం విజయవంతంగా పనిచేయాలని అధికారులను సూచించినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అడ్మిషన్ అధికారి మల్లికార్జున, కార్యదర్శులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-సుండుపల్లి: మండలంలోని మండల జనసేన నాయకురాలు రెడ్డిరాణి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సుండపల్లి మండల జనసేన నాయకురాలు రెడ్డి రాణి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు ఒక ఏడాదిలో చేయనన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలు మరి ముఖ్యంగా 9,60 కోట్ల రూపాయల తన కష్టార్జితాన్ని ప్రజల కోసం సాయం చేసిన మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పనితీరును గొప్ప మనసును యావత్ భారతదేశం చూస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నరసింహ.వీరేద్ర. రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారును సన్మానించిన ఎంఎంఎస్ఎస్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహశీల్దారు కొనేటి అమర్‌నాథ్‌కు మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు బి.రామచంద్ర, మండల అధ్యక్షురాలు ఎద్దల బాలచంగమ్మ, కమిటీ మెంబర్లు కోడూరు సుబ్రమణ్యం, చేజర్ల వీరాస్వామి, కోడూరు వెంకటరమణ తదితరులు కలసి శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

కూటమి ఎన్నికల హామీల పట్ల నిర్లక్ష్యం చేస్తే పోరాటమే

- అఖిలపక్షం హెచ్చరిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని అఖిలపక్షం నాయకులు తుమ్మల రాధాకృష్ణ, జ్యోతి చిన్నయ్య,సిగి చెన్నయ్య, ఎస్ సుబ్బనరసయ్య, పందికాళ్ల మణి తదితరులు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం టోల్ గేట్ వద్ద లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాధా కృష్ణ ప్రారంబించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ మూతపడిన పరిశ్రమలను ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు తక్షణం ప్రారంబించి వ్యవసాయ రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. 20 వ తారీఖు నుండి మూడు రోజుల పాటు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కొనసాగించి 23 తారీఖున రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో బికెఎంయు ఏరియా కార్యదర్శి ఎం జయరామయ్య, సిపిఐ మండల కార్యదర్శులు డి రాజశేఖర్,సి నాగమ్మ,రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం మహా భాగ్యం

విశాలాంధ్ర-నందలూరు: పేదల కడుపు నింపుతూ వారి ఆకలిని తీర్చటం మహా పుణ్యకార్యమని ఎస్సై మన్నెం రామ్మోహన్ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణము నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ చెంగారి సాయి ప్రసన్న 25 జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పేదలకు అల్పాహార వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కెనరా బ్యాంక్ మేనేజర్ డి. వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లబ్స్ ద్వారా చేస్తున్నటువంటి ఇలాంటి కార్యక్రమాలతో సేవ చేయటం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. వాకర్స్ కార్యదర్శి ఉప్పుశెట్టి సుధీర్ మాట్లాడుతూ సేవాగుణంలో ఉన్న తృప్తికి మించినది లేదని ప్రతి ఒక్కరూ తెలుసుకొని తమ వంతు సాటి మానవులకు సేవ చేయటానికి ప్రయత్నం చేయాలని తద్వారా తమ కుటుంబ సభ్యులకు ఎంతో మేలు జరుగుతుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెంగారి రామాంజనేయులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కుర్రా మణి యాదవ్, గురుప్రసాద్, కొత్తపల్లి రాజాచారి, రిటైర్డ్ తహసిల్దార్ జయన్న, గొబ్బిళ్ళ సుబ్బరామయ్య,ఓబిలి రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు, కానకుర్తి వెంకటయ్య, పాటూరు రమేష్, మట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండలం మండల ప్రజలు ప్రతినిత్యం రెవెన్యూ సేవలో అధికారులు ఉంటారని ప్రతి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు నిత్యం ప్రజా సేవలో రెవెన్యూ సేవలు ఉంటాయని అందులో భాగంగానే ప్రపంచ రెవిన్యూ దినోత్సవం వేడుకలను ఘనంగా తాహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం నిర్ణయించడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి ముఖ్య అతిథులు కాదురా అయ్యారు ఈ సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు వారి సేవలను కొనసాగిస్తున్నారని ప్రతినిత్యం ప్రజల ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ వారి యొక్క సేవలను ప్రజలకు అందిస్తున్నారని ఇటీవలనే బ్రహ్మంగారిమఠంలో ఆక్రమణలను అరికట్టేందుకు అధికారులు తన వంతు కృషి చేశారని వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. మైదుకూరు శాసనసభ్యులు అసెంబ్లీలో బ్రహ్మంగారిమఠం రెవెన్యూ సమస్యల పైన మాట్లాడడంతో సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్, సాంబశివారెడ్డి మండల సర్వే దేవరాజ్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.